


EVENING EDITION
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
బుధవారం
23-04-2025
పేజీలు: 02

## ఐపీఎల్‌లో నేడు



హైదరాబాద్ VS ముంబై
హైదరాబాద్,
రాత్రి:7.30

స్టార్ స్పోర్ట్స్, జియో హాట్ స్టార్‌లో..

## కాశ్మీర్ ఉగ్రదాడిని ఖండించిన అసదుద్దీన్ ఓవైసీ



జమ్ము కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని MIM అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఖండించారు. ఇంటెలిజెన్సీ వైఫల్యం, విదేశీ పర్యాటకుల మరణం బాధాకరమని, పుల్వామా కంటే పెద్ద ఘటనగా పేర్కొన్నారు. ప్రభుత్వం సీరియస్‌గా చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనలో ఇప్పటివరకు 27 మంది టూరిస్టులు మరణించగా.. మరో 20 మంది ప్రాణాలతో కొట్టుమిట్టా డుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇటీవలి కాలంలో జమ్మూ కాశ్మీర్‌లో అతిపెద్ద ఉగ్రదాడి అని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. ఇక ఈ పహల్గామ్ ఉగ్రదాడిని ప్రధాని మోడీ తీవ్రంగా పరిగణించి ఉగ్రవాదులకు వార్నింగ్ ఇచ్చారు. సౌదీ అరేబియా పర్యటనలో ఉన్న ఆయన అక్కడి నుంచే ఆరా తీస్తున్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో మాట్లాడిన ప్రధాని మోడీ కాశ్మీర్ వెళ్లాలని సూచించారు.

## పహల్గామ్ ఉగ్రవాద దాడిపై పవన్ కళ్యాణ్ ట్వీట్



జమ్మూ మరియు కాశ్మీర్‌లోని బైసరన్ గ్రామమైన పహల్గామ్‌లో ఉగ్రవాద దాడి జరిగింది. ఈ దాడిలో కనీసం 27 మంది పర్యాటకులు మరియు 20 మందికి పైగా స్థానిక పౌరులు గాయపడ్డారు. ఈ భయంకరమైన దాడి కారన్మగా దేశం మొత్తం షాక్ కి గురి అయ్యింది. ఫిల్మ్ స్టార్, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఉగ్రవాద దాడిపై తన బాధని వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ X ప్రొఫైల్ లో ఈరోజు జరిగిన విషాద ఉగ్రవాద దాడి వార్తలతో నేను చాలా బాధపడ్డాను పహల్గామ్ జమ్మూ మరియు కాశ్మీర్ యొక్క అనంతనాగ్ ప్రాంతం పహల్గామ్ తరచుగా మినీ స్విట్జర్లాండ్ అని పిలుస్తారు. 27 మంది అమాయక పర్యాటకుల మరణాలు మరియు మరో 20 మంది గాయాలు చాలా భయంకరమైనవి అని ఆయన పోస్ట్ చేశారు. అంతేకాకుండా గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం నిరంతరాయంగా చేసినప్పటికీ ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లో ఎదుర్కోవటానికి ఇటువంటి సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తుంది అని వెల్లడించారు.

## ఐపీఎల్ పాయింట్ల పట్టిక

| టీమ్ | మ్యాచ్‌లు | విన్ | లాస్ | పాయింట్స్ |
|---|---|---|---|---|
| గుజరాత్ | 8 | 6 | 2 | 12 |
| ఢిల్లీ | 8 | 6 | 2 | 12 |
| ఆర్సీబీ | 8 | 5 | 3 | 10 |
| పంజాబ్ | 8 | 5 | 3 | 10 |
| లక్నో | 9 | 5 | 4 | 10 |
| ముంబై | 8 | 4 | 4 | 8 |
| కోల్‌కత్తా | 8 | 3 | 5 | 6 |
| రాజస్తాన్ | 8 | 2 | 6 | 4 |
| సన్‌రైజర్స్ | 7 | 2 | 5 | 4 |
| చెన్నై | 8 | 2 | 6 | 4 |



ఆరెంజ్ క్యాప్
417
ఐపీఎల్ అత్యధిక రన్స్



పర్పుల్ క్యాప్
16
ఐపీఎల్ అత్యధిక వికెట్స్

# నేడు సన్‌రైజర్స్ VS ముంబై




నేడు సన్‌రైజర్స్ vs ముంబై ఇండియన్స్

ఐపీఎల్ 2025 సీజన్‌లో మరో ఆసక్తికర పోరుకు రంగం సిద్ధమైంది. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం వేదికగా ముంబై ఇండియన్స్‌తో బుధవారం సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపడనుంది. వరుసగా నాలుగు ఓటముల తరువాత పంజాబ్ పై విజయంతో ఎస్ఆర్‌హెచ్ గాడిన పడినట్లే కనిపించింది. అయితే.. ఏప్రిల్ 17న ముంబై ఇండియన్స్‌తో చేతిలో ఓడిపోవడంతో కథ మళ్లీ మొదటికే వచ్చింది.ఇప్పటికే ఐపీఎల్ 2025 సీజన్ సగం పూర్తి అయింది. ప్లేఆఫ్స్ రేసులో ఎస్ఆర్‌హెచ్ చాలా వెనుకబడి ఉంది. ప్లేఆఫ్స్‌లో చోటు దక్కించుకోవాలంటే ప్రతి మ్యాచ్‌లో తప్పక గెలవాల్సిన పరిస్థితిలో ఉంది. ఈ క్రమంలో ముంబైతో తలపడనుంది. వాంఖడేలో తమకు షాకిచ్చిన ముంబైకు ఉప్పల్‌లో సన్‌రైజర్స్ షాకిస్తుందా? లేదా అన్నది చూడాల్సిందే. ఈ సీజన్‌లో సన్‌రైజర్స్ ఇప్పటి వరకు ఏడు మ్యాచ్‌లు ఆడింది. రెండు మ్యాచ్‌ల్లోనే విజయం సాధించింది. ఐదు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. 4 పాయింట్లు ఖాతాలో ఉండగా నెట్ రన్‌రేట్ -1.217గా ఉంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో తొమ్మిదో స్థానంలో ఉంది. మరోవైపు వరుసగా మూడు మ్యాచ్‌లు గెలిచి జోష్‌లో ఉంది ముంబై ఇండియన్స్. ఇప్పటి వరకు ఆ జట్టు 8 మ్యాచ్‌లు ఆడగా నాలుగు మ్యాచ్‌ల్లో గెలిచింది. మరో నాలుగు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఆ జట్టు ఖాతాలో ఎనిమిది పాయింట్లు ఉండగా నెట్‌రన్‌రేట్ +0.483గా ఉంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో కొనసాగుతోంది.

**హెడ్-టు-హెడ్..**

ఇప్పటి వరకు సన్‌రైజర్స్ హైదరాబాద్, ముంబై ఇండియన్స్ జట్లు 24 సార్లు ముఖాముఖిగా తలపడ్డాయి. ఇందులో ముంబై 14 మ్యాచ్‌ల్లో గెలవగా, 10 మ్యాచ్‌ల్లో హైదరాబాద్ విజయం సాధించింది.

**పిచ్..**

ఉప్పల్ పిచ్ బ్యాటర్లకు స్వర్గధామం. ఇప్పటి వరకు ఇక్కడ ఆడిన మ్యాచ్‌ల్లో భారీ స్కోర్లే నమోదు అయ్యాయి. ఇరు జట్లలోనూ భారీ హిట్టర్లు ఉండడంతో నేటి మ్యాచ్‌లోనూ భారీ స్కోర్లు నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయి. బౌలర్లకు పెద్దగా సహకరించదు. ఇక్కడ తొలి ఇన్నింగ్స్‌లో సగటు స్కోరు 230 పరుగులు కాగా, రెండో ఇన్నింగ్స్‌లో 186 పరుగులుగా ఉంది.ఈ సీజన్‌లో ఇక్కడ జరిగిన 4 మ్యాచ్‌లలో రెండు మ్యాచ్‌లను తొలుత బ్యాటింగ్ చేసిన జట్టు విజయం సాధించగా, మరో రెండు మ్యాచ్‌ల్లో లక్ష్యాన్నిఛేదించిన జట్టు విజేతగా నిలిచింది. దీంతో టాస్ అనేది కీలక పాత్ర పోషించకపోవచ్చు.

**వాతావరణం..**

మ్యాచ్ రాత్రి 7.30 గంటలకు ప్రారంభం కానుంది. బుధవారం మ్యాచ్ రోజున గరిష్ట ఉష్ణోగ్రత 39 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రత 27 డిగ్రీలు ఉంటుందని ఆక్యూవెదర్ తెలిపింది. వర్షం పడే అవకాశాలు దాదాపుగా లేవు.




## ఐపీఎల్ మ్యాచ్‌కు ఆర్టీసీ బస్సులు



ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో బుధవారం సన్‌రైజర్స్ హైదరాబాద్, ముంబై ఇండియన్స్ మధ్య మ్యాచ్ జరగనున్నది. అందులో భాగంగా నగర నలుమూలల నుంచి క్రికెట్ అభిమానులకు ఇబ్బందులు కలుగకుండా ఆర్టీసీ అధికారులు 60 ప్రత్యేక బస్సులను ఉప్పల్ స్టేడియానికి నడపనున్నారు. ఘట్‌కేసర్, హయత్‌నగర్, ఎన్‌జీఓ కాలనీ, ఇబ్రహీంపట్నం, ల్యాబ్ క్వార్టర్స్, కోఠి, అఫ్జల్‌గంజ్, లక్డీకపూల్, జీడిమెట్ల, మియాపూర్, హఫీజ్‌పేట్, ఈసీఐఎల్, బోయినపల్లి, బీహెచ్‌ఈఎల్, మెహిదీపట్నం తదితర ప్రాంతాల నుంచి స్టేడియానికి బస్సులు నడుపుతున్నట్లు అధికారులు తెలిపారు. మరింత సమాచారం కోసం 99592 26160, 99592 26154 నంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు.

## కృతి శెట్టి హాట్ లుక్స్



తెలుగు ఇండస్ట్రీకి ఉప్పెనలా దూసుకొచ్చి.. తక్కువ గ్యాప్‌లోనే శ్యామ్ సింగరాయ్, బంగార్రాజుతో హిట్స్ కొట్టేసింది కృతి శెట్టి. కానీ తర్వాతే ఆమె సినిమా తిరగబడింది. మాచర్ల నియోజకవర్గం, వారియర్, ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి, కస్టడీ.. గతేడాది మనమే ఫ్లాపులతో కృతి శెట్టి రేంజ్ ఢమాల్ అని పడిపోయింది. ఈమె చేతిలో ప్రస్తుతం తెలుగు సినిమాలేమీ లేవు. మనమే తర్వాత ఈమె వైపు చూడ్డమే మానేసారు తెలుగు మేకర్స్. తెలుగులో ఆఫర్స్ రాకపోయినా.. తమిళంలో మాత్రం అమ్మడి జోరు మామూలుడా లేదు. అక్కడ స్టార్స్‌తో వరస ప్రాజెక్ట్స్ చేస్తున్నారు కృతి.తాజాగా ప్రదీప్ రంగనాథన్‌తో నటిస్తున్న లైఫ్ ఇన్స్యూరెన్స్ కంపెనీ షూటింగ్ పూర్తైంది. విఘ్నేష్ శివన్ ఈ సినిమాకు దర్శకుడు. జయం రవితో జీని సినిమాలోనూ కృతి శెట్టినే హీరోయిన్. అలాగే కార్తి హీరోగా నటిస్తున్న వా వాతియార్‌లోనూ నటిస్తున్నారు ఈ బ్యూటీ.వీటితో పాటు మరో రెండు తమిళ సినిమాలు కూడా కృతి చెంత చేరేలా ఉన్నాయి.

## డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగమే వైసీపీ నేతలపై కేసులు



రాష్ట్రంలో జరుగుతున్న కూటమి ప్రభుత్వ అవినీతి పాలన నుంచి ప్రజల దృష్టి మళ్ళించేందుకు డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ పీఎస్సార్ ఆంజనేయులు, లిక్కర్ స్కాం అంటూ రాజ్ కేసిరెడ్డిలను అరెస్ట్ చేశారని మాజీ మంత్రి, గుంటూరు జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. సూట్‌కేస్ కంపెనీ ఉర్సుకు విశాఖలో రూ.3వేల కోట్ల విలువైన భూమిని కారుచౌకగా కట్టబెట్టారని, రాజధాని అమరావతిలో కోట్ల రూపాయల కమిషన్లు విలువైన పనులను కావాల్సిన వారికి కట్టబెట్టి కోట్లాది రూపాయలు కమీషన్లుగా దండుకుంటున్నారని ఆరోపించారు.

## పహల్గామ్ ఉగ్రదాడిని ఖండించిన న్యూజిలాండ్



జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని న్యూజిలాండ్ తీవ్రంగా ఖండించింది. ఇది పాశవికమైన చర్య అని పేర్కొంటూ మృతుల కుటుంబాలకు సంతాపాన్ని తెలియజేసింది. భారత్‌లో ఉన్న తమ మిత్రులకు తాము అండగా ఉన్నామని వెల్లడించింది. ఈ మేరకు న్యూజిలాండ్ విదేశాంగ శాఖ మంత్రి విన్‌స్టన్ పీటర్స్ ప్రత్యేక సందేశం ద్వారా భారత ప్రభుత్వానికి తమ మద్దతు తెలియజేశారు.




## సెన్సార్ పూర్తి చేసుకున్న సారంగపాణి జాతకం

నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్‌తో దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి మూడవసారి కలిసి "సారంగపాణి జాతకం" అనే టైటిల్ తో తమ తదుపరి ప్రాజెక్ట్ ని ప్రకటించిన సంగతి అందరికి తెలిసిందే. ఈ చిత్రంలో ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటిస్తున్నాడు. ఫ్యామిలీ కామెడీ ఎంటర్‌టైనర్ అయిన ఈ చిత్రం ఒక అద్భుతమైన హాస్యం మరియు అద్భుతమైన తారాగణం కలగలిసి ఉంటుంది అని సమాచారం. తాజాగా మూవీ మేకర్స్ ఈ సినిమా సెన్సార్ ఫార్మాలిటీస్ పూర్తి చేసుకొని 'U/A' సర్టిఫికెట్ పొందినట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేసేందుకు చిత్ర బృందం సోషల్ మీడియాలో సరికొత్త పోస్టర్ ని విడుదల చేసింది. ఈ సినిమా ఏప్రిల్ 25న విడుదల కానుంది. రూప కొడుయూర్ ఈ చిత్రంలో మహిళా ప్రధాన పాత్రలో నటిస్తుంది. ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ లో వెన్నెల కిషోర్, వైవా హర్ష, నరేష్ వికె, తనికెళ్ల భరణి మరియు శ్రీనివాస్ అవసరాల కీలక పాత్రలలో నటిస్తున్నారు. వివేక్ సాగర్ సంగీతం సమకూర్చగా, పిజి విందా ఫోటోగ్రఫీ డైరెక్టర్ గా ఉన్నారు. శ్రీ దేవి మూవీస్ బ్యానర్ పై ఈ సినిమాని నిర్మించారు.

## సీఎం తిరిగొచ్చాక నిర్ణయం: చామల

రాహుల్‌గాంధీ రాసిన లేఖపై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి స్పందించారు. విదేశీ పర్యటన నుంచి సీఎం తిరిగొచ్చాక వేముల రోహిత్ చట్టంపై సీఎం నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. కాగా, 2016లో హెచ్‌సీయూలో చదువుతున్న రోహిత్ వేముల కుల వివక్ష కారణంగా ఆత్మహత్య చేసుకున్నారని పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగిన విషయం తెలిసిందే.

## UPSC సివిల్స్.. తెలుగు అమ్మాయే టాపర్

తెలంగాణలోని వరంగల్ నగరానికి చెందిన ఈటబోయిన సాయి శివాని UPSC సివిల్స్ ఫలితాల్లో ఆల్ ఇండియా 11వ ర్యాంక్ సాధించారు. ఈమె తండ్రి రాజు మెడికల్ రిప్రజెంటేటివ్‌గా పనిచేస్తున్నారు. TGPSC గ్రూప్స్ పరీక్షల్లోనూ ఈమె సత్తా చాటారు. తెలంగాణ ప్రభుత్వం 'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం' కింద అందజేసిన రూ.లక్ష ఆర్థిక సాయాన్ని పొంది.. ఆ డబ్బుతోనే సివిల్స్ పరీక్షలకు ప్రిపేరై UPSC సివిల్స్‌లో ర్యాంక్ సాధించి తెలుగు రాష్ట్రాలకు పేరు తెచ్చారు.





## రైతులను దళారులను నమ్మవద్దు


రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని ఆయా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. మంగళవారం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొడవటూర్ గ్రామంలో నిర్వహిస్తోన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరబోసిన ధాన్యం తేమ శాతం గురించి ఆరా తీసి, టార్పాలిన్లు, గన్ని సంచులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

## BRS ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు

BRS MLA పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు అయ్యింది. తన భర్తను బెదిరించి రూ.25 లక్షలు తీసుకున్నారని ఉమాదేవి అనే మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. మరో రూ.50 లక్షలు ఇవ్వాలంటూ ఫోన్ చేసి బెదిరించారని ఫిర్యాదులో పేర్కొంది. డబ్బులు ఇవ్వకపోతే తన భర్తను, కుటుంబ సభ్యులను చంపుతానని ఎమ్మెల్యే బెదిరించినట్లు ఆరోపించింది. ఈ మేరకు సుబేదారి PSలో ఫిర్యాదు చేసింది.

## బాలీవుడ్ దిగజారిపోయింది: అమీర్ ఖాన్

బాలీవుడ్ ఇండస్ట్రీ దిగజారిపోయిందని ప్రముఖ నటుడు అమీర్ ఖాన్ ఆవేదన వ్యక్తం చేశారు. హిందీ చిత్ర పరిశ్రమ అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయని, ఇతర భాషల చిత్ర పరిశ్రమల నుంచి బాలీవుడ్ చాలా నేర్చుకోవాలని సూచించారు. మంచి కంటెంట్‌తో గొప్ప సినిమాలు రూపొందించేందుకు స్కోప్ ఉన్నా, ఆ దిశగా ప్రయత్నాలు జరగడం లేదని వ్యాఖ్యానించారు.ఈ ప్రాజెక్ట్ గురించి అమీర్ ఖాన్ మాట్లాడుతూ.. నేటి తరానికి మహాభరతాన్ని అందించాలనేది తన కల అని చెప్పారు . ఈ ఏడాది దీనికి సంబంధించిన పనులను ప్రారంభించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. దీని స్క్రిప్టింగ్ కి కొన్ని సంవత్సరాలు పడుతుందని.. ఒకే సినిమాలో స్టోరీ అంతా చూపించలేమని అన్నారు. ఆస్కార్ విన్నింగ్ ఫిల్మ్ 'లార్డ్ ఆఫ్ ది రింగ్స్' తరహాలో సీరీస్ లుగా అందించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఎంతోమంది డైరెక్టర్స్ ఈ ప్రాజెక్ట్ కోసం వర్క్ చేయనున్నారు. స్టోరీ రాసుకున్న తర్వాత పాత్రలకు సరిపోయే నటీనటుల ఎంపిక చేస్తాము. అమీర్ ఈ చిత్రంలో నటిస్తాడా లేదా ? అని ఇంకా నిర్ణయించుకోలేదని చెప్పారు.






## అన్నదాతల సంకల్పానికి నా సలాం

మండుతున్న ఎండలను సైతం లెక్కచేయకుండా "బండెనక బండి కట్టి" తెలంగాణ ఇంటి పార్టీ పండుగకు బయలు-దేరిన అన్నదాతల సంకల్పానికి నా సలాం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి నాయకత్వంలో.. సూర్యాపేట రైతులు చూపించిన ఈ చైతన్యం.. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిదాయకం అని కేటీఆర్ అన్నారు.స్వీయ రాజకీయ అస్థిత్వమే తెలంగాణకు శ్రీ రామ రక్ష అని మీ ఆశయం ఎలుగెత్తి చాటుతోంది. గులాబీ జెండాను గుండెల నిండా నింపుకున్న మీరే బీఆర్ఎస్‌కు కొండంత గుండె ధైర్యం. కాంగ్రెస్ పాలనలో దగాపడ్డ లక్షలాది మంది రైతన్నలే.. రేపు రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పే రథసారథులు అని కేటీఆర్ పేర్కొన్నారు. జై కిసాన్.. జై తెలంగాణ.. అని కేటీఆర్ నినదించారు.

## ఆర్ఎక్స్ 100 సీక్వెల్‌కి ప్లాన్




చిన్న సినిమాగా విడుదలై పెద్ద విజయం సాధించిన చిత్రం ఆర్ఎక్స్ 100. అజయ్ భూపతి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర ప్రభంజనం సృష్టించింది. కార్తికేయ, పాయల్ రాజ్ పుత్ హీరో హీరోయిన్స్ గా కొత్త కథని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చి ఫుల్ ఎంటర్‌టైన్ చేశారు దర్శకుడు అజయ్ భూపతి. ఇందులో హీరోయిన్‌ని విలన్‌గా చూపించి ప్రేక్షకులకి సరికొత్త మజా అందించాడు. ఈ సినిమాతోనే పాయల్ రాజ్‌పుత్ ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్‌గా మారింది. సినిమాలో అమ్మడు రొమాన్స్, గ్లామర్ షో మాములుగా లేదు. ఆర్ఎక్స్ 100 మూవీ స్టోరీ నిజ జీవితంలో జరిగిన కథే. డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ ఎటాక్ సినిమాను తెరకెక్కిస్తున్న సమయంలో ఆయన శిష్యుడైన అజయ్ భూపతిని ఓ అమ్మాయి ప్రేమిస్తున్నానని చెప్పి.. ఆ తర్వాత మోసం చేసిందట.మంగళవారం 2 కథ రెడీ చేసే ప్రయత్నంలో తనకు మొదటి హిట్ ఇచ్చిన ఆరెక్స్ 100 సీక్వెల్ కథ కూడా రాయాలని భావిస్తున్నాడట. ఆర్ఎక్స్ 100 సీక్వెల్‌కి పాయల్ రెడీగా ఉన్నా కార్తికేయ అంత ఆసక్తి చూపడం లేదట.అయితే కార్తికేయ, పాయల్ తో మరో కథ చేస్తూ దానికి ఈ సీక్వెల్ టైటిల్ పెట్టినా కూడా జనాలు ఒకే అనేలా ఉన్నారు. ప్రస్తుతానికి అజయ్ భూపతి మంగళవారం సినిమా సీక్వెల్ కథను పూర్తి చేసే పనుల్లో బిజీగా ఉన్నాడు.



## ఐడీలను చెక్ చేసి.. పురుషుల దుస్తుల్ని విప్పించి.. బైసరాన్‌లో ఊచకోత

కశ్మీర్‌లోని పెహల్గామ్‌లో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో 26 మంది పర్యాటకులు మృతిచెందారు. మంగళవారం మధ్యాహ్నం 2.30 నిమిషాలకు బైసరాన్ లోయలో ఈ అటాక్ జరిగింది. విచక్షణారహితంగా ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. నలుగురు ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. పెహల్గామ్‌కు ఆరు కిలోమీటర్ల దూరంలో ఉండే బైసరాన్ ఓ సుందర ప్రదేశం. అక్కడికి ప్రతి రోజు వందల సంఖ్యలో టూరిస్టులు వస్తుంటారు. అయితే ఆ పర్యాటకులనే ఉగ్రవాదులు టార్గెట్ చేశారు. ప్రత్యక్ష సాక్ష్యుల కథనాల ప్రకారం.. కేవలం హిందువులనే ఆ ఉగ్రవాదులు టార్గెట్ చేసినట్లు తెలుస్తోంది. ఫైరింగ్‌కు చెందిన వీడియోలు ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి. ఫుడ్ స్టాళ్ల వద్ద ఉన్న టూరిస్టులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. క్షణాల్లో పచ్చిక బయళ్లు అన్నీ రక్తపు టేరులయ్యాయి. కాల్పుల తర్వాత బైసరన్ ప్రాంతంలో పలు చోట్ల మృతదేహాలు పడి ఉన్నట్లు స్థానిక టూరిజం పరిశ్రమ వ్యక్తి ఒకరు తెలిపారు. ముగ్గురు లేదా నలుగురు ఉగ్రవాదులు కాల్పులకు పాల్పడినట్లు ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. కాల్పుల మోతతో టూరిస్టులు పరుగులు పెట్టారు. కానీ అక్కడ విశాలమైన ఖాళీ ప్రదేశం ఉండడంతో.. జనం దాక్కోవడానికి వీలుకాలేదు. ఓపెన్ స్పేస్ వల్ల పరుగు తీసినా ఫలితం లేకుండా పోయిందని ఓ మహిళా టూరిస్టు తెలిపారు. ఫైరింగ్ చేయడానికి ముందు ఉగ్రవాదులు పేర్లు తెలుసుకున్నారని ఆ మహిళ చెప్పింది. ఓ వ్యక్తి వచ్చి భర్తను కాల్చి చంపాడని ఓ మహిళ వెల్లడించింది.

## పెహల్గామ్ ఉగ్ర దాడి.. ముష్కరుల ఊహా చిత్రాలను రిలీజ్ చేసిన ఏజెన్సీలు



కశ్మీర్‌లోని పెహల్గామ్‌లో ఉగ్రవాదులు ఘాతుకానికి పాల్పడిన విషయం తెలిసిందే. మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరన్ ప్రాంతంలో ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న పర్యాటకులపై అడవిలో నుంచి హఠాత్తుగా ప్రత్యక్షమైన ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. మహిళలు, పిల్లలను వదిలిపెట్టి కంటికి కనిపించిన పురుషులను కాల్చుకుంటూ పోయారు. ఈ దాడిలో సుమారు 28 మంది టూరిస్ట్‌లు ప్రాణాలు కోల్పోయారు. దాడికి పాల్పడిన ఉగ్రవాదుల కోసం భద్రతా సంస్థలు తీవ్రంగా గాలిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వారిని పట్టుకునేందుకు ముష్కరుల ఊహా చిత్రాలను ఏజెన్సీలు తాజాగా రిలీజ్ చేశాయి. ముగ్గురు ఉగ్రవాదులకు సంబంధించిన ఫొటోలను విడుదల చేశాయి.



## ఫోప్ ఫ్రాన్సిస్ చిత్రపటానికి నివాళులర్పించిన పార్టీ శ్రేణులు

రోమన్ క్యాథలిక్ మత పెద్ద, బిషప్ ఫోప్ ఫ్రాన్సిస్ మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంతాపం తెలిపారు. మంగళవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఫోప్ ఫ్రాన్సిస్ చిత్రపటానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు.

## నేడు జిల్లాకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

సూర్యాపేట జిల్లా నూతన్ కల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం భూభారతి చట్టం-2025 పై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరుకానున్నారు. మధ్యాహ్నం 3: 30 నిమిషాలకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, అధికారులు పాల్గొననున్నారు.

## ఇద్దరు పాకిస్థానీ ఉగ్రవాదులను హతమార్చిన ఆర్మీ

భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఉత్తర కశ్మీర్‌లోని బారాముల్లా ఉరి నాలా వద్ద నియంత్రణ రేఖ నుంచి ఇద్దరు పాకిస్థానీ ఉగ్రవాదులు భారత్‌లోకి చొరబడేందుకు ప్రయత్నించగా.. ఇండియన్ ఆర్మీ కాల్పులు జరిపింది. ఈ కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. వారి వద్ద నుంచి భారీ స్థాయిలో మందుగుండు సామగ్రి, ఇతర ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు భారత సైన్యం ప్రకటించింది.

## రాశి గ్లామర్ షో

నటి రాశి ఖన్నా లేటెస్ట్ ఫొటోలు షేర్ చేసింది. రెడ్ స్విమ్ సూట్ లో రాశి హాట్ ఫోజులు సోషల్ మీడియాను హీటెక్కిస్తున్నాయి. ఈ ఫొటోలు మీరు చూశారా..?తరచూ సోషల్ మీడియాలో లేటెస్ట్ ఫొటోలతో రాశి అందాల ఆరబోత చేస్తుంది రాశి తాజాగా రెడ్ బికినీలో రాశి హాట్ ఫోజులు నెట్టింట వైరల్ అవుతున్నాయి. బ్యాక్ అందాలు చూపిస్తూ గ్లామర్ డోస్ పెంచేసిన బ్యూటీ ప్రస్తుతం సినిమాల్లో ఎక్కువగా కనిపించకపోయినా.. తరచూ సోషల్ మీడియాలో గ్లామరస్ ఫొటోలతో సందడి. తెలుగులో సుప్రీం, జై లవ కుశ, బెంగాల్ టైగర్, ప్రతిరోజు పండగే, హైపర్ సినిమాలతో ఫుల్ క్రేజ్ తెలుగుతో పాటు హిందీలోనూ సత్తా చాటిన ముద్దుగుమ్మ.. ఇటీవలే హిందీలో 'The Sabarmati Report' సినిమాతో సూపర్ హిట్ ప్రస్తుతం తెలుగులో 'తెలుసు కదా' మూవీ చేస్తున్న బ్యూటీ.